సాక్షి రంగారెడ్డి

సోమవారం । 22 । ఏప్రిల్ । 2024



పంచాయతీల్లో ఇన్నోవేషన్

గ్రామీణులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఆయా గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 8లో▸



స్విమ్మింగ్‌తో ఆరోగ్యం..

స్విమ్మింగ్‌తో ఆనందంతోపాటు ఆరోగ్యానికి మేలని స్విమ్మింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ గిరిధర్‌రావు అన్నారు. 8లో▸



కుటుంబ సభ్యుల జోరు

లోక్‌సభ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. అభ్యర్థులతోపాటు కుటుంబసభ్యులు, బంధుగణం రంగంలోకి దిగారు. 8లో▸

న్యూస్‌రీల్

చిలుకూరు బాలాజీకి వాహన సేవలు



సూర్యప్రభ వాహనంపై ఊరేగుతున్న స్వామివారు

మొయినాబాద్: చిలుకూరు బాలాజీ బ్రహ్మోత్సవాల్లో భాగంగా కలియుగదైవం వేంకటేశ్వర స్వామి సూర్యప్రభ, గరుడ వాహనాలపై ఊరేగారు. స్వామివారికి ఆదివారం వాహన సేవలు అందించారు. మొదట సూర్యప్రభ వాహనంపై, తరువాత గరుడ వాహనంపై స్వామివారిని ఆలయ పుర వీధుల్లో ఊరేగించి సేవలు అందించారు. స్వామివారి ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల్లో ఆలయ తిరుమల కిరణాచారి, పరావస్తు రామాచారి, ఆలయ మేనేజింగ్ కమిటీ కన్వీనర్ గోపాలకృష్ణస్వామి, అర్చకులు రంగరాజన్, నరసింహన్, కిట్టు, కన్నయ్య, సురేష్, అనిల్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, మాజీ వైస్ ఎంపీపీ జీఎస్ రాజు, నాయకులు జయవంత్, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

సమాచార మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న వర్రె వెంకటేశ్వర్లు

ఇబ్రహీంపట్నం రూరల్: దేశంలో చట్టాలు సమగ్రంగా అమలు కావాలంటే, ప్రజాస్వామ్య పరిరక్షణ జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమాచార మాజీ కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని మున్నురుకాపు సంఘం భవనంలో సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యర్రమాద కృష్ణారెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి పేద మహిళలకు ఏడాదికి లక్ష రూపాయలు ఇవ్వడం అనేది కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఎక్కువ లోక్‌సభ స్థానాలు గెలవాలని ఆకాంక్షించారు. భువనగిరి నుంచి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఇంజనీర్ ఇన్‌చీఫ్ పంచాయతీ రాజ్ ఎంఏ ఖరీం, సమాచార హక్కు చట్టం వికాస సమితి వ్యవస్థాపకుడు యర్రమాద కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఖుర్షీద్ పాషా, ఫెడరేషన్ హెచ్‌ఆర్‌సీ అధ్యక్షుడు సామ రామ్మోహన్, జిల్లా అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ పాల తయారీ ముఠా ఆటకట్టు

నాంపల్లి: కల్తీ పాలను తయారు చేసే ముగ్గురు సభ్యుల ముఠాను హబీబ్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 40 లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు టిన్నుల పాలు, ఒక లీటర్ అమ్మోనియం సల్ఫేట్, 20 ప్లాస్టిక్ కవర్లు, పాలను ప్యాక్ చేసే మిషన్, లీటర్ సామర్థ్యం కలిగిన 15 పాల పాకెట్లు, ఒక కేసర్ ఎల్లో పాకెట్‌ను సీజ్ చేశారు. ఇన్‌స్పెక్టర్ టంగుటూరి రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. రామ్‌కోఠి గణేశ్ టెంపుల్ ప్రాంతానికి చెందిన పి.కొమ్రారెడ్డి కుమారుడు పి.ప్రభాకర్‌రెడ్డి (40) మరో ఇద్దరు కూలీలు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వెనుక గేటు ప్రాంతానికి చెందిన బైద్యనాథ్ సదా కుమారుడు సంతోష్ సదా (25), జియాగూడ ప్రాంతానికి చెందిన కె.ఉపేందర్ కుమారుడు కె.పవన్(24)లతో కలిసి పాల వ్యాపారం చేస్తున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించేందుకు అడ్డదారిని ఎంచుకున్నారు. పాలల్లో అమ్మోనియం సల్ఫేట్ పౌడర్‌ను కలిపి సులభంగా డబ్బులు సంపాదిస్తున్నారు. ఆగాపుర ఓల్డ్ జూలా ప్రాంతంలో పాలల్లో అమ్మోనియం సల్ఫేట్ పౌడర్‌ను కలుపుతున్నట్లుగా సమాచారం రావడంతో పోలీసులు అక్కడకు చేరుకుని కల్తీ పాల తయారీ కేంద్రంపై దాడి చేశారు. కల్తీ పాలను తయారు చేస్తున్న ముఠాను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఈ పాలను తాగితే కాలేయ, మూత్రపిండ, శ్వాసకోశ తదితర వ్యాధులు సంక్రమిస్తాయని పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై కె.శివకుమార్, ఏఎస్సై బి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

లెక్క దాటిందా చిక్కే!

లోక్‌సభ ఎన్నికల వేళ డేగకళ్లు

- వ్యయ పరిశీలకులను నియమించిన ఈసీ
- ఎప్పటికప్పుడు అభ్యర్థుల ఖర్చులపై ఆరా
- ప్రతి పైసాకు పక్కాగా లెక్క చెప్పాల్సిందే..
- తేడా వస్తే మూడేళ్ల పాటు అనర్హత వేటు



సాక్షి, రంగారెడ్డిజిల్లా: సార్వత్రిక ఎన్నికల కోడ్ కూయగానే రాజకీయం ఊపందుకుంది. ఉమ్మడి జిల్లాలోని చేవెళ్ల, మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానాల్లో ప్రధాన పార్టీలు తమ అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నాయి. దేశ భవిష్యత్తును నిర్ణయించే ఈ ఎన్నికల్లో ధన బలానికి తావు లేకుండా ఎన్నికల సంఘం (ఈసీ) గట్టి చర్యలు చేపట్టింది. కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే జిల్లా సరిహద్దుల్లో తనిఖీలు ముమ్మరం చేసింది. ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50 వేలకు మించి వెంట తీసుకెళ్తున్న నగదు సహా బంగారం, వెండి ఆభరణాలు, మద్యం, చీరలు, ఇతర వస్తువులను గుర్తించి, వాటిని సీజ్ చేస్తోంది. జిల్లాలో ఇప్పటి వరకు 757 తనిఖీల్లో రూ.7.32 కోట్లకు పైగా నగదు, మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువులు సీజ్ చేసింది. ఎన్నికల్లో పోటీ చేసి, గెలిచే అవకాశాలను అందరికీ సమానంగా కల్పించాలనే ఉద్దేశంతో వ్యయ పరిమితి విధించింది. నామినేషన్ వేసింది మొదలు.. పోలింగ్ ముగిసే వరకు అభ్యర్థుల ఖర్చును పరిగణలోకి తీసుకుంటోంది. వ్యయాలపై ఎన్నికల పరిశీలకుల నిఘా కొనసాగుతోంది.

వెంటాడుతున్న వ్యయ పరిశీలకులు

ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని కట్టడి చేసేందుకు ఈసీ ఐఏఎస్, ఐపీఎస్ కేడర్ చెందిన వారిని సాధారణ ఐఆర్ఎస్, ఐడీఏఎస్ సర్వీసు అధికారులను వ్యయ పరిశీలకులుగా నియమించింది. వీరు సదరు లోక్‌సభ స్థానం పరిధిలో మూడు విడతలుగా పర్యటిస్తారు. నామినేషన్ పత్రాల దాఖలు మొదలు ఉపసంహరణ వరకు ఒకసారి.. తుది అభ్యర్థుల ప్రకటన మొదలు ఓట్ల లెక్కింపు వరకు అక్కడే మకాం వేస్తారు. ఓట్ల లెక్కింపు పూర్తయిన 27 రోజుల తర్వాత మరోసారి ఇలా మూడు పర్యాయాల్లో పర్యటిస్తారు. అభ్యర్థుల వ్యయాలను నిశితంగా పరిశీలిస్తారు. దస్త్రాల్లో వ్యత్యాసం, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు గుర్తిస్తే ఆ వివరాలను ఎన్నికల సంఘానికి పంపిస్తారు. కేంద్ర ఎన్నికల సంఘం చేవెళ్ల లోక్‌సభ స్థానానికి ఈ నెల 18న సెంథిల్‌కుమారన్, రాజీవ్ చావ్రాలను నియమించింది. ఇప్పటికే వీరు సంబంధిత జిల్లా రిటర్నింగ్, ఎన్నికల అధికారులతో సమావేశమై.. అభ్యర్థుల ఖర్చులపై ఆరా తీశారు.

గరిష్ఠంగా రూ.95 లక్షలు

లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి గరిష్ఠంగా రూ.95 లక్షల వరకు ఖర్చు చేయొచ్చని ఈసీ నిర్ణయించింది. వీటికి అభ్యర్థులు రోజువారీగా లెక్క చెప్పాల్సి ఉంది. నామినేషన్ దాఖలు చేసే నాటికి కొత్త బ్యాంకు అకౌంట్ ఖాతా తెరవాలి. పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన నగదు, ఇతర సామగ్రి అభ్యర్థికి సంబంధించిందని తేలితే.. వాటిని వారి ఖర్చులో లెక్కిస్తారు. పార్టీ జెండాలు, బ్యానర్లు, టోపీలు, కండువాలు, వాహనాల అద్దె, టీవీ, సోషల్ మీడియా ప్రకటనలకు వారు చేసే ఖర్చులు, పెట్రోల్, డీజిల్ సహా భోజనాల ఖర్చులు కూడా లెక్కిస్తారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన 90 రోజుల్లోగా వ్యయాలకు సంబంధించిన ఆధారాలను అధికారులకు అందించాలి. లేని పక్షంలో ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం గెలుపొందిన అభ్యర్థిపై మూడేళ్ల పాటు అనర్హత వేటుపడుతుంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఖర్చులు వేర్వేరుగా ఉంటాయి.

సి–విజిల్‌కు వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు

సి–విజిల్ యాప్ ద్వారా ఈ నెల 19 వరకు 80 ఫిర్యాదులు అందగా, వీటిలో ఇబ్రహీంపట్నం నుంచి ఏడు, ఎల్బీనగర్ నుంచి 19, మహేశ్వరం నుంచి 11, రాజేంద్రనగర్ నుంచి నాలుగు, శేరిలింగంపల్లి నుంచి అత్యధికంగా 33, చేవెళ్ల నుంచి రెండు, కల్వకుర్తి నుంచి నాలుగు చొప్పున ఫిర్యాదులు అందాయి. వీటిలో మెజార్టీ ఫిర్యాదులు ఓటర్లను ప్రభావితం చేసే అంశాలు, రెచ్చగొట్టే ప్రసంగాలకు సంబంధించినవే ఉండటం విశేషం. ఫిర్యాదు అందిన వంద నిమిషాల్లోనే సంబంధిత బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నాయి.

జిల్లాలో ఇప్పటి వరకు పట్టుబడిన నగదు, మద్యం

అంశం	కేసులు	పట్టుబడిన మొత్తం
నగదు	82	రూ.2,88,74,708
వెండి	5.30 కిలోలు	రూ.4,18,700
మద్యం	13,554.03 లీటర్లు	రూ.75,56,393
డ్రగ్స్	733.5743 కిలోలు	రూ.3,31,89,901
చీరలు	9 లారీలు	రూ.29,60,637
ఇతర వస్తువులు	–	రూ.2,95,300

ఈవీఎంలు వచ్చేశాయ్..

షాద్‌నగర్: లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం ఈవీఎంలు ఆదివారం షాద్‌నగర్‌కు వచ్చాయి. భారీ బందోబస్తు మధ్య వచ్చిన ఈవీఎం, వీవీ ప్యాట్లను ఆర్‌డీఓ వెంకటమాధవరావు ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పట్టణంలోని మినీస్టేడియంలో ఉన్న స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. పోలింగ్ నిర్వహణ కోసం షాద్‌నగర్‌కు మొత్తం 328 ఈవీఎంలు, 368 వీవీ ప్యాట్లు, 328 కంట్రోల్ యూనిట్లు వచ్చాయి. స్ట్రాంగ్ రూం చుట్టూ ప్రత్యేక పోలీసు బృందాలతో నిఘా ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈవీఎం యంత్రాలున్న గదిని అధికారుల సీజ్ చేశారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు ఎన్నికల సిబ్బందికి ఈవీఎం యంత్రాలు, వీవీ ప్యాట్లు, ఎన్నికల సామగ్రి పంపిణీ చేయనున్నారు.

ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

ఇబ్రహీంపట్నం రూరల్: లోక్‌సభ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నుంచి ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఈవీఎం మిషన్లు ఉదయం 11 గంటలకు రెండు ట్రక్కుల్లో వచ్చాయి. వీటిని ఇబ్రహీంపట్నంలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. స్ట్రాంగ్ రూం వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. రాజకీయ పార్టీల పరిశీలనలో కార్యక్రమం కొనసాగిందన్నారు. కార్యక్రమంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



చేవెళ్ల: బీఎస్ఐటీ కళాశాల వద్ద ఉన్న స్ట్రాంగ్ రూంకు చేరుకున్న ఈవీఎంలు, వీవీ ప్యాట్లు

పోలీస్ బందోబస్తు మధ్య..

చేవెళ్ల: లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామగ్రిని అధికారులు ఒక్కొక్కటిగా స్ట్రాంగ్‌రూమ్‌లకు చేరవేస్తున్నారు. మండలంలోని గొల్లపల్లి సమీపంలో ఉన్న బండారు శ్రీనివాస ఇంజనీరింగ్ (బీఎస్ఐటీ) కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంకు ఆదివారం ఈవీఎంలు, వీవీ ప్యాట్ మిషన్‌లు చేరుకున్నాయి. వీటిని అధికారులు పోలీస్ బందోబస్తు మధ్య, వివిధ పార్టీల నాయకులు, అధికారుల సమక్షంలో స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. వచ్చే నెల జరిగే ఎన్నిలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.



షాద్‌నగర్: ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్‌రూంకు తరలిస్తున్న సిబ్బంది



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి

కాంగ్రెస్ వస్తేనే కరువు

మహబూబ్‌నగర్ ఎంపీ, బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్‌రెడ్డి

కేశంపేట: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే కరువు వస్తుందని, కరువుకి కాంగ్రెస్ పార్టీకి అవినాభవ సంబంధం ఉందని మహబూబ్‌నగర్ ఎంపీ, బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శారద ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరువు రాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కన్నా కేసీఆర్ పాలనాదక్షతలో చాలా గొప్పవారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో అసాధ్యమైన హామీలు ఇచ్చి గెలుపొందిందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఆ పార్టీ నాయకులు సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. బీజేపీ గత రెండు లోక్‌సభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్గనమోని రవీందర్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్‌గౌడ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పల్లె నర్సింగ్‌రావు, మాజీ ఎంపీపీ సజ్జల విశ్వనాథం, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు రాంబాల్‌నాయక్, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్లు వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్, నారాయణరెడ్డి, నాయకులు తలసాని వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, యాదగిరిరావు, జమాల్‌ఖాన్, రమేష్‌యాదవ్, నవీన్‌కుమార్, మల్లేశ్‌యాదవ్, శ్రీను, లక్ష్మీనారాయణ, రాజ్యలక్ష్మి, యాదయ్యచారి తదితరులు పాల్గొన్నారు.

‘సువిధ’తో సులభం

- అభ్యర్థుల ప్రచారాలకు అనుమతి తప్పనిసరి
- సువిధ యాప్ ద్వారా 48 గంటల్లోనే గ్రీన్‌సిగ్నల్
- కేంద్ర ఎన్నికల సంఘం సంస్కరణలు

SUVIDHA
CANDIDATE APP

షాద్‌నగర్: ఎన్నికల సంఘం సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తోంది. గతంలో ఎన్నికల ప్రచారానికి అనుమతులు తీసుకోవాలంటే అభ్యర్థులు ఎన్నో ఇబ్బందులు పడేవారు. కాగితాల పై దరఖాస్తు రాసుకొని కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. సాంకేతిక యుగం నడుస్తున్న ఈ కాలంలో అరచేతిలోనే అన్ని అనుమతులు సులభతరం అవుతున్నాయి. ఎన్నికల నిర్వహణలో కేంద్ర ఎన్నికల సంఘం అనేక సంస్కరణలు తీసుకొస్తోంది. ఇందులో భాగంగా సువిధ యాప్‌ను ప్రవేశపెట్టింది. అనుమతుల జారీకి అధికారుల వద్దకు వెళ్లాల్సిన పనిలేదు. యాప్‌లో దరఖాస్తు చేస్తే సులభంగా అనుమతులు జారీ చేస్తుంది.

యాప్‌లోనే దరఖాస్తులు

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ పత్రాల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమైంది. అన్ని పార్టీల అభ్యర్థులు ఎన్నికల ప్రచారం మరింత జోరుగా నిర్వహించనున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి ఓటర్లను తమవైపు తిప్పుకొనేందుకు కృషి చేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం తగిన చర్యలు చేపట్టింది. అభ్యర్థులు నిర్వహించే ప్రచారాలకు సంబంధించి నిబంధనలు విధించింది. నేతలు సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలన్నా ముందస్తుగా ఎన్నికల సంఘం అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు సువిధ యాప్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

ఇలా చేయాలి

- సెల్‌ఫోన్‌లో గూగుల్ ప్లే స్టోర్ ద్వారా సువిధ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- సమావేశం నిర్వహించే వివరాలతో పాటు తమకు ఏవిధమైన అనుమతులు కావాలో అందులో నమోదు చేయాలి.
- అనుమతికి సంబంధించి మీ సేవా కేంద్రంలో చలానా చెల్లించాల్సి ఉంటుంది. చెల్లించిన చలానా రసీదు, సువిధ యాప్‌లో నమోదు చేసిన వివరాలను రిటర్నింగ్ అధికారి, అసెంబ్లీ పరిధిలోని ఏఆర్‌ఓ కార్యాలయాల్లో అందజేయాలి.
- ఎలాంటి జాప్యం లేకుండా దరఖాస్తులు ఎన్నికల అధికారులకు చేరిన 48 గంటల్లోనే అనుమతులు జారీ చేస్తారు.
- అనుమతి జారీలో జాప్యం జరిగితే సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవచ్చు.
- అభ్యర్థులు అనుమతులతో పాటు తమ నామినేషన్లను సైతం వేసే వెసులుబాటు కల్పించారు.

ఏ కార్యక్రమం చేపట్టినా..

ఎన్నికల నేపథ్యంలో ఏ కార్యక్రమం నిర్వహించాలన్నా అనుమతి తప్పనిసరి. ఒక పార్టీకి చెందిన ప్రచార వాహనం లోక్‌సభ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో తిరగాల్సి వస్తే ఇందుకు గాను ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించే కలెక్టర్ అనుమతి ఇస్తారు. సభలు, సమావేశాలకు ప్రధాన నాయకులు హెలికాప్టర్‌లో రావాల్సి ఉంటే దీనికి కూడా కలెక్టర్ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఇది కూడా సువిధ ద్వారానే దరఖాస్తు చేసుకుంటే అనుమతి జారీ చేస్తారు.

అసెంబ్లీ పరిధిలో..

లోక్‌సభ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రచారానికి ఏఆర్‌ఓలు అనుమతులు జారీ చేస్తారు. నియోజకవర్గ పరిధిలో వాహనాలు, ప్రజలతో కలిసి ర్యాలీలు, సభలు, సమావేశాలు, తాత్కాలిక ఎన్నికల కార్యాలయాల ఏర్పాటు, లౌడ్ స్పీకర్లు, జెండాలు, పోస్టర్ల వినియోగం, ఇంటింటి ప్రచారాలు ఇలా ఏదైనా విధిగా అభ్యర్థులు అధికారుల నుంచి అనుమతి పొందాల్సి ఉంటుంది.

కార్పొరేట్ శక్తులకు బీజేపీ వత్తాసు

- లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి
- ఆ పార్టీ ఆదివాసీ సంఘం రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్

షాద్‌నగర్: కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతోందని కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ సంఘం రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివాసీ సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బెల్లయ్యనాయక్ అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్ల కాలంలో బీజేపీ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి చేసింది శూన్యమని అన్నారు. పేదల బ్యాంకుల ఖాతాల్లో రూ.15లక్షల జమ, నల్లధనం వెలికితీత, ఏటా రెండు కోట్ల ఉద్యోగాల వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటిస్తూ బీజేపీ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలని సూచించారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్, నాయకులు రమేష్ నాయక్, లింగం నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బెల్లయ్య నాయక్

సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

కడ్తాల్: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ సంఘం రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ ఆలయాన్ని ఆదివారం ఆయన దర్శించుకున్నారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ పార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని, అందుకే విష ప్రచారానికి ఒడిగట్టారని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ఆ పార్టీ కనుమరుగు కాక తప్పదన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హీరాసింగ్, జిల్లా నాయకుడు జవహర్‌లాల్, నాయకులు తులసీరాంనాయక్, చిన్నా నాయక్, ప్రవీణ్, సికిందర్, గోపి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న ‘గీగిల్ ఫెస్ట్’

మాదాపూర్‌లోని హైటెక్స్‌లో వేసవి సెలవుల సందర్భంగా ఆదివారం నిర్వహించిన గీగిల్ ఫెస్ట్ ఆకట్టుకుంది. ఇందులో పలు రకాల ఉత్పత్తులను ప్రదర్శించారు. చిన్నారుల మేధాశక్తిని పెంచేలా వినూత్న పద్ధతిలో ఆటల పోటీలను నిర్వహించారు. ఫెస్ట్‌లో ఫుడ్, షాపింగ్, పెట్ ఎరినా, పెట్ జూ, మ్యూజికల్ కన్సర్ట్ లాంటి 180కి పైగా బ్రాండ్‌లను ప్రదర్శించారు. – మాదాపూర్

స్విమ్మింగ్‌తో ఆరోగ్యం.. ఆనందం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న పాఠశాల చైర్మన్ కొమురయ్య

రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ గిరిధర్‌రావు

మొయినాబాద్ రూరల్: స్విమ్మింగ్ చేయడం వల్ల ఆనందంతోపాటు ఆరోగ్యానికి మేలని రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఎస్. గిరిధర్‌రావు అన్నారు. హిమాయత్‌నగర్ రెవెన్యూ పరిధి గండిపేట సమీపంలోని పల్లవి ఇంటర్నేషనల్ పాఠశాలలో డెకత్లాన్ సహకారంతో మల్క లక్ష్మి మెమోరియల్ ఇంటర్ స్కూల్ స్విమ్మింగ్ పోటీలు రెండు రోజుల క్రితం ప్రారంభమయ్యాయి. జంట నగరాల్లోని 83 పాఠశాలల నుంచి 500 మంది విద్యార్థులు నాలుగు విభాగాల్లో పాల్గొన్నారు. ఫ్రీస్టైల్, బటర్‌ఫ్లై, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్ స్ట్రోక్ పోటీలు నిర్వహించారు. ఆదివారం ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ మల్క కొమురయ్య విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.గిరిధర్‌రావు, మల్క కొమురయ్యలు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లనూ రాణించాలని సూచించారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పల్లవి ఇంటర్నేషనల్ మెమోరియల్ ఇంటర్ స్కూల్ స్విమ్మింగ్ నిర్వాహకులు మల్క లక్ష్మి మాట్లాడుతూ రెండు రోజుల పాటు నిర్వహించిన స్విమ్మింగ్ పోటీలను వివిధ పాఠశాలల వారు పాల్గొని విజయవంతం చేయడంతో అభినందించారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిన్న సోలిపేట్ గ్రామంలో ప్రతిష్ఠాపనోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ప్రజలకు ఆలయాలకు వెళ్లినప్పుడు నిష్ఠతో పూజలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యురాలు జయమ్మ, మాజీ సర్పంచ్‌లు జనార్దన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నాయకులు రాజేందర్‌రెడ్డి, రమేశ్, మహేందర్‌రెడ్డి, కావలి నరేందర్, విఠల్, కిషోర్‌నాయక్, దయాకర్, వెంకట్‌రెడ్డి, నర్సింహులు, మహేశ్, ప్రశాంత్, సాయి, రమేశ్, రాఘవేందర్, శేఖర్, గోపాల్‌రెడ్డి, శేఖర్, లోహిత్‌రెడ్డి తదితరులున్నారు.

భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

కొందుర్గు: ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలోని నిర్వహించిన బీరప్ప ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తితోనే ముక్తి లభిస్తుందన్నారు.

'కారు'దిగిన జిల్లా ఉపాధ్యక్షుడు



కేఎల్‌ఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

బడంగ్‌పేట్: బడంగ్‌పేటకు చెందిన బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కర్రె కృష్ణ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్‌ఆర్ సమక్షంలో తన అనుచరులతో కలిసి హస్తం గూటికి చేరారు. పార్టీలో చేరిన వారిలో నవీన్ ఠాకూర్, కర్రె యాదయ్య, రవి, పూరి, యాదగిరి, వీరితో పాటు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నరేందర్‌రెడ్డి తదితరులున్నారు.

గల్లంతైన మృతదేహం లభ్యం



పుష్కరిణిలో తేలిన తాపీ మేస్త్రీ మృతదేహం

చేవెళ్ల: పుష్కరిణిలో ఈతకు వెళ్లి గల్లంతైన తాపీ మేస్త్రీ మృతదేహం ఆదివారం లభ్యమైంది. ఏపీలోని ప్రకాశం జిల్లాకు చెందిన తాపీ మేస్త్రీ రవి (38) మద్యం సేవించి శుక్రవారం సాయంత్రం ఈతకు వెళ్లాడు. దమ్ము రావడంతో నీట మునిగి గల్లంతైన విషయం పాఠకులకు విదితమే. శనివారం గజ ఈతగాళ్లతో వెతికినా మృతదేహం లభ్యమవ్వలేదు. 24 గంటలు గడిచిన తర్వాత మృతదేహం నీటిపై తేలింది. శవం ముఖ భాగాన్ని చేపలు తిన్న గుర్తులు కనిపించాయి. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ్యులకు అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉంది.

పంచాయతీల్లో 'అవర్ ఫర్ ఇన్నోవేషన్'

ప్రజలకు అవగాహన కల్పించిన కార్యదర్శులు, సర్పంచ్‌లు



దేవరాంపల్లిలో అవగాహన కల్పిస్తున్న పంచాయతీ కార్యదర్శి ఫయాజ్



పామెన గ్రామంలో అవగాహన ర్యాలీ



న్యాలటలో..

చేవెళ్ల: ఆవిష్కరణ ప్రాముఖ్యతపై అవగాహన, సమస్యలకు పరిష్కారాలను కనుగొనేలా గ్రామీణ ప్రాంత ప్రజలను ప్రోత్సహించడమే లక్ష్యంగా అవర్ ఫర్ ఇన్నోవేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచ్‌లు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం మండల పరిధిలో అన్ని పంచాయతీల్లో ఏప్రిల్ 21న టీ–ఇన్నోవేషన్ మహోత్సవంలో భాగంగా అవర్ ఫర్ ఇన్నోవేషన్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలతో పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీల వద్ద సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్‌పై అవగాహనకల్పించారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలో అవిష్కరణలను ప్రోత్సహించేందుకు పంచాయతీరాజ్ శాఖ సహకారంతో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్(టీఎస్‌ఐసీ) ఒక నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేసిందన్నారు. దీంతో గ్రామీణ స్థాయి నుంచి వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, విద్య, ఇంధనం వంటి రంగాలలో అవిష్కరణలను ప్రోత్సపహించేందుకు ప్రభుత్వ విభాగాలు, విద్యా సంస్థలు, పరిశ్రమలు, పౌర సమాజంతో సహా వివిధ వాటాదారులతో టీఎస్ఐసీ పనిచేస్తోందని చెప్పారు. పామెన, దేవరాంపల్లి, న్యాలట గ్రామాల్లో కార్యదర్శులు ప్రమోద్‌రెడ్డి, ఫయాజ్, శేఖర్, మాజీ సర్పంచ్‌లు మల్లారెడ్డి, నరహరిరెడ్డి, లక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి కోటపై గులాబీ జెండా

- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ వెంకటరమణారెడ్డి
- నేడు క్యామ మల్లేశ్ నామినేషన్‌కు తరలిరావాలని పిలుపు



మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు, బలహీన వర్గాలు, గ్రామీణ ప్రజల ప్రతినిధిగా బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ తిరుగు లేని విజయం సాధిస్తారన్నారు. అధికార కాంగ్రెస్ నాలుగు నెలల్లోనే ప్రజా వ్యతిరేకత మూటగట్టుకుందని విమర్శించారు. సోమవారం భువనగిరిలో క్యామ మల్లేశ్ నామినేషన్ కార్యక్రమానికి పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, మైనార్టీ విభాగం నాయకులు నవాజ్, రైతు విభాగం నాయకులు రాజిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, బీసీ విభాగం నాయకులు జగన్ యాదవ్, కలకొండ బాషతదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివినవారికి ప్లేస్‌మెంట్స్

కేఎల్ వర్సిటీ వీసీ డాక్టర్ పార్థసారథి వర్మ



టాపర్‌కు గోల్డ్ మెడల్, షీల్డ్ అందజేస్తున్న అతిథులు

మొయినాబాద్‌రూరల్: విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉద్యోగాలు వెతుక్కుంటూ వస్తాయని కేఎల్ వర్సిటీ వీసీ డాక్టర్ పార్థసారథి వర్మ అన్నారు. ఆదివారం కళాశాలలో వందశాతం ప్లేస్‌మెంట్‌ల విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్థసారథి వర్మ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్లేస్‌మెంట్స్‌లో మొదటి స్థానం సంపాదించిన వారికి గోల్డ్‌మెడల్, షీల్డ్ ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2024లో ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో వర్సిటీ 3,700 ఉద్యోగావకాశాలు సంపాదించిందన్నారు. ఇందులో 20మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్లేస్‌మెంట్‌లు, 296 మంది విద్యార్థులకు అంతర్జాతీయ ఇంటర్న్‌షిప్‌లు లభించాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 400 మందికి పైగా పేరు పొందిన కంపెనీలతో భాగస్వామ్యం ద్వారా ఉద్యోగాలు సాధించడం జరిగిందన్నారు. ఈ సీజన్‌లో పాల్గొన్న ప్రముఖ సెలక్షన్‌లలో గూగుల్, మైక్రోసాఫ్ట్, సిస్కో, జేపీ మార్గన్, ఇంటెల్ వంటి గ్లోబల్ దిగ్గజాలు ఉన్నాయన్నారు. అదనంగా గూగుల్, మైక్రోసాఫ్ట్, సిస్కో, జేపీ మార్గన్, సర్వీస్ నౌ, సిలికాన్ ల్యాబ్స్, ఆప్టమ్, అమేజాన్, ఫిలిప్స్, సిమెంట్స్ ఇంటెల్ వంటి ప్రతిష్ఠాత్మకమైన సంస్థలు క్యాంపస్‌లోనే ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. కళాశాలలో టీసీఎస్, హెచ్‌సీఎల్, నోకియా, కాగ్నిజంట్, హెచ్‌సీఎల్, ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టీ మైండ్, వంటి పరిశ్రమ దిగ్గజాలు కంపెనీలు విద్యార్థులకు రిక్రూట్‌మెంట్ నిర్వహించామన్నారు. విద్యార్థులకు మంచి కెరీర్ మార్గాలు చూపించడంలో కేఎల్ వర్సిటీ యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కంట్రీ హెచ్‌ఆర్ హెడ్ దేబాసీస్ జెస్, డిజిటల్ ప్రెసిడెంట్ కిరణ్ కుచిమంచి, వెల్త్ పార్గో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరికూనద రాజు, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ డైరెక్టర్ జే.పి.మోర్గన్, ప్రముఖ పరిశ్రమల ప్రతినిధులు పవన్ కడియాల, కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రచారంలో కుటుంబ సభ్యుల జోరు



మొయినాబాద్‌రూరల్: అప్పారెడ్డిగూడలో సీతారంజిత్‌రెడ్డి ప్రచారం



చేవెళ్ల: శంకర్‌పల్లిలో రంజిత్‌రెడ్డి తనయుడు ఆర్యన్‌రెడ్డి

రంజిత్‌రెడ్డి కోసం రంగంలోకి సతీమణి, తనయుడు

చేవెళ్ల/మొయినాబాద్ రూరల్: లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో ఎలక్షన్ సందడి నెలకొంది. ప్రజల ఓట్ల రాబట్టేందుకు నేతలంతా ప్రచారంలో బిజీగా గడుపుతున్నారు. ఓటర్లను ఆకర్షించేందుకు పోటీదారుల కుటుంబ సభ్యులను ఎన్నికల ప్రచారంలో దింపుతున్నారు. ఆదివారం చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డి గెలుపుకోసం ఆయన సతీమణి సీతారంజిత్‌రెడ్డి, కుమారుడు ఆర్యన్‌రెడ్డి వేర్వేరు చోట్ల ప్రచారం చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్‌రెడ్డి విజయం కోసం అప్పారెడ్డి గూడలో ఆయన సతీమణి సీతారెడ్డి చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి భీంభరత్, టీపీసీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్‌తో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. అభివృద్ధి, సంక్షేమం కోసం రంజిత్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందామన్నారు. ఈ ప్రచారంలో ఆమె వెంట డీసీసీ ఉపాధ్యక్షుడు కొత్త జైపాల్‌రెడ్డి, మత్స్యకార సంఘం జిల్లా చైర్మన్ మహేందర్ ముదిరాజ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాణయ్య, ఎంపీటీసీ సభ్యుడు రాంరెడ్డి, మర్రి రవీందర్‌రెడ్డి, అప్పారెడ్డిగూడ నాయకులు కరణ్‌కుమార్, వెంకటేశ్ పాల్గొన్నారు.

చందిప్పలో తనయుడి ప్రచారం

తన తండ్రిని గెలిపిస్తే అందరికీ అండగా ఉంటూ ఆరు గ్యారంటీల అమలుకు కృషి చేస్తాడని.. తనయుడు ఆర్యన్‌రెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా ఆయన భీంభరత్, ఎన్నికల ఇన్‌చార్జి సత్యనారాయణరెడ్డితో కలిసి శంకర్‌పల్లి మండలం చందిప్పలో పర్యటించారు. హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీ అందించాలని కోరారు. రంజిత్‌రెడ్డి ఎంపీగా గెలిపిస్తే మన ప్రాంతానికి మరింత అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ఈ ప్రచారంలో టీపీసీసీ కార్యదర్శి ఉదయ్‌మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, మున్సిల్ అధ్యక్షుడు ప్రకాశ్, కౌన్సిలర్లు చంద్రమౌళి, శ్రీనాథ్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, ఎజాస్, మైసయ్య, యాదయ్య, శ్రీశైలం, ప్రవీణ్‌కుమార్, శ్రీధర్, పాండురంగారెడ్డి, శ్రీధర్‌గౌడ్, రామచంద్రారెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, ప్రవీన్, బల్వంత్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులున్నారు.

విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయం

- మోదీ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యం
- బైక్ ర్యాలీలో కొండా తనయుడు విశ్వజిత్‌రెడ్డి



జెండా ఊపి బైకు ర్యాలీని ప్రారంభిస్తున్న కొండా విశ్వజిత్ రెడ్డి

తాండూరు టౌన్: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ చేవెళ్ల అభ్యర్థిగా తన తండ్రి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విజయం ఖాయమని ఆయన తనయుడు విశ్వజిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్న ఈ ర్యాలీ విలియంమూన్ చౌరస్తా నుంచి ప్రారంభమై పట్టణంలోని పలు వీధుల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా విశ్వజిత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే దేశానికి గుర్తింపు తెచ్చిన గొప్ప నాయకుడు ప్రధాని మోదీ అన్నారు. ఆయన పాలనలో దేశ ప్రజల అభ్యున్నతి, ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయన్నారు. మోదీని మూడోసారి ప్రధానిని చేసేందుకు ప్రజలకు సిద్ధమయ్యారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేశ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, నాయకులు బాలేశ్వర్ గుప్తా, సాహు శ్రీలత, బొప్పి శ్రీహరి, జుంటుపల్లి వెంకట్, భద్రేశ్వర్, నాగారం మల్లేశం, కిరణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థిని అదృశ్యం



సబా తబస్సుమ్(ఫైల్)

పహాడీషరీఫ్: ఇంటర్ విద్యార్థిని అదృశ్యమైన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. వాదే ముస్తఫా బస్తీకి చెందిన షరీఫ్ కుమార్తె సబా తబస్సుమ్(19) ఇటీవలే ఇంటర్ పూర్తి చేసింది. సమీపంలోనే ఉండే హసీబ్ అనే యువకుడితో తరచూ ఫోన్ మాట్లాడుతుండడాన్ని గమనించిన తండ్రి మందలించాడు. దీంతో ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఈ నెల 20న ఉదయం ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఎంతకి ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు సాధ్యమైన అన్ని ప్రాంతాలలో వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యం



నందిని(ఫైల్)

శంషాబాద్ రూరల్: ఓ యువతి అదృశ్యమైన సంఘటన మండల పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పెద్దషాపూర్‌కు చెందిన నందిని(19) ఈ నెల 20న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబ సభ్యులు ఆమె కోసం గాలించినా ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బీసీలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

కాచిగూడ: దేశంలో 75 కోట్ల మంది బీసీల అభివృద్ధి, సంక్షేమానికి కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం ప్రధాని నరేంద్రమోదీకి లేఖ రాశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్ల గడిచినా బీసీల అభివృద్ధి జరగలేదన్నారు. అనేక సామాజిక వర్గాలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖలు ఉన్నాయని, మెజారిటీ జనాభా గల బీసీలకు మంత్రిత్వ శాఖ లేకపోవడం దారుణమన్నారు. మండల్ కమిషన్ బీసీ కులాల అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసిందని గుర్తు చేశారు. బీసీ కులాల్లో సంచార జాతులు, భిక్షాటన వృత్తి గల కులాలు ఉన్నాయని, పారిశ్రామీకరణతో అనేక కులవృత్తులు దెబ్బతిని వారి జీవితాలు రోడ్డున పడ్డాయన్నారు. కులవృత్తులు గల కులాలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు రూ.20 నుంచి రూ.50 లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర బడ్జెట్ బీసీలకు రూ.2లక్షల కోట్లు కేటాయించాలని కోరారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాలు, అణిచివేతపై దేశవ్యాప్తంగా ఉద్యమించనున్నట్లు తెలిపారు.

'రాంగ్‌రూట్'పై స్పెషల్ డ్రైవ్

పది మందిపై కేసులు నమోదు

బండ్లగూడ: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నార్సింగి ట్రాఫిక్ సీఐ కృష్ణ అన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వాహనాల తనిఖీలతో పాటు రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్న 10 వాహనదారులపై కేసులు నమోదు చేయడంతో పాటు చలాన్లు విధించారు.